"ఆల్విటాల్"

నరముల దౌర్బల్యము, రక్తపుష్టి
జీర్ణశక్తి కలిగించి నూతనతేజస్సు
నొసంగును.

220 మి. లీ. రూ 5-90 లు
450 మి. లీ. రూ 10-90 లు

అన్ని మందుల షాపులలోను దొరకును
కోరినవారికి కేటలాగు ఉచితం.

ఏ. యస్. ఫార్మా
రాయాజీవీధి - నెల్లూరు



# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరి వెంకట్రామానాయుడుగారు

సంపుటి 46 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 2



"OLUCEM"
(ఓలూసెమ్)

వాటర్‌ప్రూఫ్ సిమెంటు పెయింట్
మీ యింటిగోడలకు రంగు రంగుల
ఓలూసెమ్ వేయండి అందంగానూ
వుంటుంది. గోడలోనికి చెమ్మను చేర
నివ్వదు. తయారుచేయువారు:

శోభన్ పెయింట్సు
శోభన్ నగర్ :: నెల్లూరు-3.
ఫోన్ : 506


ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు: ఒకరు కాంగ్రెస్ అభ్యర్థిని ఎదిరించినవాడైతే, వేరొకరు కాంగ్రెస్ సంస్థనే ఎదిరించినవాడు!

# తిరుగుబాటే నాయకత్వానికి అర్హత!

## బ్రహ్మానందరెడ్డిగారిని గౌరవించి, వారివర్గాన్ని ఛిన్నాభిన్నం చేయడమేనా కేంద్రం ఎత్తుగడ?

( మా హైదరాబాదు విలేఖరి )

వచ్చేవారంలో, ఏడాదిన్నర తర్వాత మళ్లీ ఉభయ శాసనసభలు సమావేశమవుతాయి. షష్ఠ్యాత్ర పథకానికి ఆమోదం తెలపడం; రాష్ట్రంలో ఆర్థిక, రాజకీయ పరిస్థితిపై గవర్నరు సంయుక్త సమావేశంలో చేసిన ప్రసంగంపై చర్చ - యీ రెంటిలోనూ విభిన్న దృక్పథాల సభ్యుల విమర్శ ప్రశంసలు రాష్ట్ర రాజకీయాలలో మిగిలిన వేడిని కొలవడానికి పనికివస్తాయి.

పోతే మరొక ముఖ్యమైన విషయం భూసంస్కరణలు, గరిష్ట పరిమితులకు సంబంధించిన శాసనాలకు కేంద్రం సూచించినమేరకు సవరణల బిల్లుకూడా వస్తుంది.

స్వల్ప వ్యవధిలో జరిగే యీ చిన్న సమావేశంలో ఇంతకంటే తుఫానులులేపే సమస్యలేమీరావు. అసలైన మంత్రివర్గం విలైనంతగా విస్తరించాలా? అన్న సమావేశంలో రావోయే సమస్యలు ఇత్యాదులు అన్నీ ప్రస్తావనకు వస్తాయి.

ఈలోగానే రాష్ట్రంలో నాలుగు చెరగు లకుపోయి తిరిగివస్తున్నారు ముఖ్యమంత్రి. ఆయన తలకుమించిన వాగ్దానాలుచేయడం లేదు. నాల్గవ ప్రణాళికాభాగమంతా రెండు ప్రాంతాలలో జరిగిన ఆందోళనల్లో గడచిపోయింది. ఫలితం: అభివృద్ధి కార్యక్రమాల్లో రావల్సిన కొద్దిమాత్రంవాటాకూడా రాష్ట్రానికి లభించలేదు. ముల్కీయా, కాదా అనే మీమాంసలో అసలు ఉపాధికల్పనే దెబ్బతిన్నది. వీటన్నిటితోడు కేంద్రంచేసిన సహాయం దుర్భిక్ష నివారణ కార్యక్రమాలపై ఖర్చుఅయింది.

అందుకనే ముఖ్యమంత్రి వెంగళరావు జరిగిన నష్టాన్ని అంతటిని కూడదీసుకొని రెండడుగులయినా ముందుకు పోయేట్లు ఐదవ ప్రణాళికా రచన జరగాలని ప్రయత్నాలు చేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్రంలో గల పారిశ్రామిక వేత్తలు అనుకున్నంత భారీగా ఉపాధికల్పన చేయలేరనే వాస్తవిక పరిస్థితుల అవగాహన ఉన్నవాడు కనుకనే కేంద్రప్రభుత్వ పరంగానే ఈ కార్యక్రమం చేపట్టాలని ఆయన ఎత్తుగడ. రాబోయే అయిదు సంవత్సరాలలోనూ కేంద్రం నిర్వహించే కార్యక్రమాలలో హెచ్చుభాగం ఆంధ్రప్రదేశ్‌లో చేసేట్లు కేంద్ర నాయకులకు నచ్చచెప్పవచ్చాడు. మూడు ప్రాంతాలలోనూ దాని సత్ఫలితాలు కలగాలని ఆయన తాపత్రయం. ముఖ్యమంత్రి అంచనాల ప్రకారం జరిగితే యీ కార్యక్రమంలో రాష్ట్రంలో సుమారు రెండువందల కోట్లరూపాయలు మేరకు ఖర్చుపెట్టి ఏడైవేలకుపైగా ఉద్యోగాలు పొందగలరు.

అయితే ఈ ఆర్థిక ప్రగతితో సమస్యలన్నీ పరిష్కారం అవుతాయనుకోవడం తప్పు. ఇంతవరకు వచ్చిన రెండు ఉద్యమాలకు ఆర్థిక వ్యత్యాసాలే కారణమైనా రాజకీయ విభేదాల ప్రాధాన్యం హెచ్చు కారణమైంది. రాజకీయంగా రాజీలు కుదిరిననాడు అసలు ఉద్యమాల కారణాలు మరుగున పడిపోతున్నాయి. ఇంతగా ఆశిస్తున్న ఆర్థిక పురోభివృద్ధి రాజకీయంగా రాష్ట్రంలో ప్రశాంతత ఉన్నప్పుడే సాధ్యం.

మరి యీనాటి సూచనల ప్రకారం రాజకీయారోగ్యం స్థిమితం పొందలేదు. మంత్రివర్గ నిర్మాణం పూర్తికాలేదనే వాదంతో శాసన సభ్యులను ఇంకా ఆశాపాశంలో బంధించి ఉంచారు. కాని సంపూర్ణ స్వరూపంలో ఆంధ్రప్రదేశ్ అడ్‌హాక్ కమిటీ నిర్మాణం మాత్రం చాలా నిరుత్సాహకరంగావుంది. కమిటీలోకూడా అనుకొని వారంతా అందులో సభ్యులుగా వున్నారు; అధిపత్యంలో ఉన్నారు. 'సారా సెంబు' కాడు లాగింది ఎవరో తెలియదు గాని చాలామంది 'పెరిగాళ్ళు' వేరాకు అందులో. మొట్టమొదటిది – అధ్యక్షుడు శ్రీ పిడమార్తని వెంకటనారాయణ. నిన్నటివరకు రాష్ట్ర విభజనను నిర్ద్వంద్వంగా కోరిన ప్రగతి కౌటమ్మి జన కార్యదర్శి. అధ్యక్షుడు కాంగ్రెస్ అభ్యర్థినే పార్లమెంటు ఎన్నికల్లో ఎదిరిస్తే, కార్యదర్శి కాంగ్రెస్ సంస్థనే ఎదిరించినవాడు. సభ్యులలోచాలామంది ఈ విధంగా తిరుగుబాటు చేసినవారే! అసలు యీనాడు సంస్థ తిరుగుబాటు చేయడమే కాంగ్రెసులో నాయకత్వానికి అర్హతగా కనపడుతుంది.

మొత్తం సభ్యుల సంఖ్యలో మాజీ సంజీవయ్య వర్గం చాలమంది వున్నారు. అసలు పోలీసు శాఖా మాత్యుడు కాక ముందు వెంగళరావు సంజీవరెడ్డి, సంజీవయ్యలనాయకత్వంలో పనిచేసినవాడే. ప్రదేశ్ కాంగ్రెస్‌లోకూడా బ్రహ్మానందరెడ్డి వర్గానికి సరియైన ప్రాతినిధ్యం దొరకలేదు. ఉన్నసభ్యులలో అధికులు బ్రహ్మానందరెడ్డివర్గంవ్యతిరేకులే-సభ్యులుగావున్న పార్లమెంటు మెంబర్లలోకూడా ఆదేవరవడి.

అటు మంత్రివర్గంలోనూ ఇటు ప్రదేశ్ కాంగ్రెస్‌లోనూకూడా బ్రహ్మానందరెడ్డి వర్గానికి తగిన ప్రాతినిధ్యం లభించకపోవడం-ఇదిఎవరిఎత్తుగడ అయినా-రాష్ట్రరాజకీయ

—కొరవ 7వ పేజీలో

### కడపటి వార్త

## కేంద్రంలో బ్రహ్మానందరెడ్డి-రాష్ట్రంలో ముగ్గురికి మంత్రిత్వాలు

కేంద్రంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రి అయ్యారు. హోమ్మంత్రిత్వశాఖ వారికి అప్పగించబడింది. కె. డి. మాలవీయ, వి. పి. మౌర్యలు కూడా కేంద్రమంత్రులయ్యారు.

ఇది సారావార్త. ముఖ్యమంత్రి వెంగళరావుగారు అనూహితంగా మంత్రివర్గాన్ని విస్తరించి సంక్షుభిత శ్రేణ్యాలు కలిగి కారు. రాజకీయవాదులకిది దాయంకాంతి వార్త. శ్రీయుతులు కొట్టం శ్రీరామమూర్తి, మండలి వెంకటకృష్ణారావు, చేమోలు వెంకటరావుగారలు మంత్రులుగాతీసుకోబడ్డారు. తానుస్వయంగా పర్యటించిన జిల్లాలవారికి మంత్రులను తీసుకోవడం ముఖ్యమంత్రి పూర్తిచేసినట్లయింది.

—కొరవ 7వ పేజీలో


Phone: 884

మా ద్వితీయ వార్షికోత్సవము

10-1-74

ఊర్వశి టెక్స్టైయిల్సు షో రూమ్

(టాటా టెక్స్టైయిల్స్ అప్రూవ్డ్ షో రూమ్)
ట్రంకురోడ్డు - నెల్లూరు.

మాపద్ద పట్టుచీరలు, జరీ నేతచీరలు, 644 నైలెక్సు, చినాన్, షిఫాన్ చీరలు, డబుల్ నెటెడ్ షర్టింగులు, సైచ్‌లాన్ కోటింగులు, చంద్రిలా, మినాలీ, ఫిల్మినా, సోనియా, కల్పనా, ప్రియదర్శిని, టీనా, అనామిక, అనురాగ్ వాయిల్ చీరలు

సంక్రాంతి పండుగలకు వచ్చియున్నవి

మా అభిమానులకు ఖాతాదారులకు సంక్రాంతి సందర్భమున

మా శుభాకాంక్షలు



UMA

మా సభ్యులకు, శ్రేయోభిలాషులకు

సంక్రాంతి శుభాకాంక్షలు

ఉజ్జ్వలమైన భావి జీవితానికి,
లాభసాటి పొదుపుకు
మా క్రొత్తచీట్లలో సభ్యులుగా చేరండి

చీట్లు రూ 1000 నుండి రూ 25,000 లు
వరకు కలవు.

ఇతర వివరములకు
ఈ క్రిందివారితో సంప్రదించండి.

ఉమా ఇన్‌వెస్ట్‌మెంట్సు
ప్రైవేట్ లిమిటెడ్

23/373-బి-12 జిల్లాకోర్టు యెదుట
ట్రంకురోడ్డు - నెల్లూరు-3.
(ఆంధ్రప్రదేశ్)

# నెల్లూరులో బిపిన్‌చంద్రపాల్ సభకు అధ్యక్షత వహించే ధైర్యం ఎవ్వరికీ లేకపోయింది!

1909 నవంబరు 19, 20, 21 తేదుల్లో జరిగిన మొట్టమొదటి నెల్లూరుజిల్లా కాన్ఫరెన్సు కథాకమామీషుల్లోకి వెళ్ళేముందు ఆనాటి దేశరాజకీయ పరిస్థితులను స్థాలీపులాకంగా ముచ్చటించుకుందాం.

1907 సూరత్ మహాసభల్లో కాంగ్రెస్ అతివాద, మితవాదవర్గాలమధ్య స్పష్టంగా చీలిపోయింది; తిలక్, లజపతిరాయ్ తదితర అతివాదులు, గోఖలే; సురేంద్రనాథ్ బెనర్జీ, ఫిరోజ్ షా మెహతా వగైరా మితవాదులమధ్య భేదాభిప్రాయాలు బాహాటమయ్యాయి. 1908 లో తిలక్‌కు ఆరేళ్ల ద్వీపాంతరవాసశిక్ష విధించడంతో కాంగ్రెసులో అతివాదుల ప్రాబల్యం సన్నగిల్లింది. అల్లాహాబాదు కన్వెన్షన్ మితవాదుల రాజ్యమైంది. అందులో మితవాదులు తమకు అనుకూలంగా కాంగ్రెస్ నియమావళిని మార్చివేశారు. ఆ నియమావళికి బద్ధమై 1908 ఏప్రెల్ లో ఏర్పడిన నెల్లూరుజిల్లా కాంగ్రెస్ సంఘం మితవాదుల కూటమికావడం ఆశ్చర్యమేమీ కాదు. జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు బి. వి. వెంకట్రామయ్యార్, కార్యదర్శి ఆమంచర్ల సుబ్బకృష్ణారావు-వారువీరు అననక్కర్లేదు- అందరూ మితవాదులే! అందువల్లనే 1909 జిల్లా కాన్ఫరెన్సులో ప్రతివాదుల వైఖరిని తీవ్రంగా ఖండించడమేగాక, రాజభక్తి పరాయణతను ప్రకటించుకుంటూ ఉపన్యాసాలు చేయబడ్డాయి.

ఇక్కడొక సంఘటనను చెప్పుకోవాలి. 1907 లో అతివాది బిపిన్‌చంద్రపాల్ దక్షిణ భారతదేశాన్ని తన ఉపన్యాస

**గోపాలకృష్ణ**

ఝంఝామారుతంతో ఉర్రూతలూగించే వాడు. మద్రాసు బీచ్‌లో ఆరురోజులపాటు బిపిన్‌చంద్రపాల్ ఉపన్యాసాలిస్తే ఒక్కో సభకు 20, 30 వేలమంది జనం హాజరయ్యారట. మైక్ గియికులులేని ఆరోజుల్లో ఆయన ట్రిప్లికేనుబీచ్‌లో వేదికమీద నిల్చొని ఉపన్యసిస్తుంటే, దాదాపు ఒక్క మైలుదాకా గంటకొట్టినట్టు ఖంగున వినిపించిందట.

బిపిన్‌చంద్రపాల్ మద్రాసు వెళ్తూవెళ్తూ మచిలీపట్టణం, నెల్లూరుల్లో జరిగి బహిరంగ సభల్లో సింహగర్జనలు చేసివెళ్ళాడు. అప్పటికి నెల్లూరులో టౌన్‌హాలులేదు కాని టౌను హాలు కు వెనుకతట్టు - బిపిన్ చంద్రపాల్ బహిరంగసభ జరిగిందని కొమండూరు పార్థసారథి అయ్యంగారు తన 'కాంగ్రెసుసేవ'లో వ్రాశారు. అసలు సభజరిగింది రంగనాయకులపేట చిత్రకూటంలోనట. జనం అంత ఎక్కువగా రాలేదట. బిపిన్‌చంద్రపాల్‌ను నెల్లూరికి ఆహ్వానించింది పొణకా పట్టాభిరామరెడ్డి వగైరాలట. ఆయన విడిది కె. వి. రాఘవాచార్యుల ఇంట్లోనట.

ఆ సభకు అధ్యక్షుడెవరా అన్నది పెద్దసమస్యఅయింది. బిపిన్ ఉపన్యాసాలంటే కాంగ్రెస్ మితవాదులకు బిత్తర; పోలీసులకు గత్తర. సభకు అధ్యక్షించవలసిందిగా ఆమంచర్ల సుబ్బకృష్ణరావును అడిగారట. ఆ నాటి సంఘటనను గూర్చి 'కాంగ్రెసు సేవ' లో ఇలా ఉంది- "...ఆయన సభకు అధ్యక్షులు యెవరు? అను ప్రశ్న వచ్చెను. మాకుందువారు

—కొరవ 8వ పేజీలో

# ఉన్నమాట—

- నన్ను పిచ్చివాడనకండి!
- ఫోన్ ఆపరేటమ్మ వినుడు!

అన్నీ సవ్యంగా, సక్రమంగా, శుభ్రంగా వుండాలనుకొనేవాడికి ఈ రోజుల్లో భరించలేని ఆవేదనే మిగులుతుంది. పేదవాని కోపం పెదవికి చేటన్నట్టు, అక్రమాన్ని అన్యాయాన్ని చూచి సహించలేనివాడు, దానికి ఏ విధంగానూ నివారణ లేనప్పుడు, ఆందోళనతో ఆక్రోశంతో నిస్సహాయతతో తనలోతాను నిలువునా దహించుకొని పోవలసిందే పైగా అటువంటివాడు లోకం దృష్టిలో ఆలోచకుడు, పిచ్చివాడు, వెర్రి వాడు అంటాపోతున్నారు. ఏ విషయం చూచినా, ఏ రంగంలో చూచినా పరిస్థితి ఘోరంగావుంది. ఈ అన్యాయపు పరిస్థితులను చూడలేక, మార్గాంతరం కనపడని వాడు మంచివాడైనా పిచ్చివాడే అయిపోతాడేమోననిపిస్తుంది. విద్యార్థులు, సంపన్నులు, సాధుస్వభావులు అయిన యువకులు నక్సలైట్లుగాను, తీవ్ర హింసావాదులుగాను మారిపోతున్నారంటే కేవలం ఆవేశమే కారణమనుకోలేము. తమ ఎదుట అక్రమాలు, అన్యాయాలు నిరాటంకంగా సాగిపోతూ, వాటిని చట్టబద్ధంగా ఎదుర్కోలేమనే నిస్పృహతో దిక్కుతోచక ఈ తీవ్రపోరాటానికి దిగుతున్నారనుకోవలసివస్తుంది. మనిషికి ప్రాణంకంటే విలువైనది, తీపైనది మరొకటిలేదు. అటువంటి ప్రాణాన్ని సంతోషంగా త్యాగం చేయడానికి సైతం వెనుకాడడం లేదంటే, వారి మనసులు ఎంత విరక్తమై వుంటాయో ఊహించుకోవచ్చు.

నక్సలైట్ల హింసావిధానం సమర్థనీయం కానిది; అనాగరికమైంది; ఆ మాట సత్యమైంది. సభ్యత, సంస్కృతిగల వారెవరూ వారిని సమర్థించరు. కాని దేశంలోని పరిస్థితులు నక్సలిజానికి ఎందువల్ల దిక్కుతోచని స్థితిలో వున్నామేమోనని, ఎక్కువమందిని నక్సలైట్లుగా తయారు చేస్తున్నాయేమోననే సందేహాలు కలుగుతున్నాయి. మనం

**యథార్థవాది**

ఎక్కడున్నామో, ఎక్కడకు పోతున్నామో, ఏమికానున్నామో మరి!

ఈ మాటలంటున్నందుకు నన్ను పిచ్చివాడని, వెర్రివాడననుమాత్రం అనకండి మన చుట్టూవున్న పరిస్థితులు కల్గించిన అనుభూతి ఫలితంగా హృదయాంతరాళంనుండి వెలువడుతున్న మాటలివి.

★ ★ ★

ఆ గొడవపోనీండి -

29 తేది ఉదయం పదిగంటలప్పుడు ఫోన్ ఎత్తుకుంటే ఎక్ఛేంజినుండి జవాబు లేదు; ఒక నిమిషంకాదు, ఐదునిముషాలు

—కొరవ 10వ పేజీలో



# వేరుశనగ పుష్కలంగా పండాలంటే...

సారవంతమైన నీరువసతియు ఇసుక గరువులు లేక ఎగురు నేలలు వేరుసెనగను పండించుటకు అనువైనవి. వేరున్నట్లయితే విత్తనములు సరిగా మొలకెత్తక పంట తగ్గిపోతుంది. నేలలో కాల్షియం, మెగ్నీషియం, గంధకము తగినంతగా వున్నట్లయితే ఎక్కువపంట పండుటకు అవకాశము వుంటుంది. వేరుసెనగ విషయములో ఎక్కువ లోతుగా దున్నుట సహాయకారికాదు. మడిని తయారుచేయునప్పుడు మడిలో తగినంత తేమ వుండాలి. ఇది చాలా

**రైతులోకం**

ముఖ్యము. అందుచేతనే మడిని తయారుచేయుటకుముందే ఒక పర్యాయము తడి పెట్టుట మంచిది. మడి సమతలముగా వుండి, కలుపుమొక్కలు లేకుండావుండాలి.

వేళ్లు బాగా పెరుగుటకై ఈ పంటకు భాస్వరము చాలా ఎక్కువగా కావాలి. మంచిపంట పండుటకు హెక్టారుకు సాధారణముగా 15 నుండి 20 కి. గ్రా. నత్రజని, 60 కి. గ్రా. భాస్వరామ్లము, 40 కి. గ్రా. పొటాషు కావలసివుంటుంది. హెక్టారుకు 30 కి. గ్రా. వరకు భాస్వరామ్లమును సరఫరాచేసినప్పుడు పంట ఎక్కువగానే వచ్చింది. కాని, ఈ విధముగా ఎరువును సరఫరా చేయుటకుముందు నేలను పరీక్షించి మరీ ఎరువులను వాడవలసి వుంటుంది.

ఈపంట విషయములో గంధకము ప్రధానమైనపాత్ర వహిస్తుంది. ఇది గింజలోని నూనె శాతమును పెంచుటకు, వేళ్ళపై బొడిపెలు ఏర్పడి వాతావరణములోని నత్రజనిని నేలలో ధృవపరచుటకు ఎంతగానో వేరుసెనగ మొక్కలకు తోడ్పడుతుంది. అందుచేతనే గంధకము వుండే అమోనియం సల్ఫేట్ వంటి ఎరువులను ఎన్నుకోవాలి. ఉపయోగించే ఎరువులన్నింటిని విత్తనమునునాటే సమయములోనే ఉపయోగించాలి. దీనివలన కొత్తగా ఏర్పడేగింజలకు ఈ రసాయనిక ఎరువులతో సంపర్కము కలిగే అవకాశము వుండక అవి భద్రముగా ఎదుగుతాయి. అంతేగాక, రసాయనిక ఎరువులను విత్తనమునకు 3 నుండి 5 సెం. మీ. దిగువగా వేయాలి.

ప్రతిహెక్టారుకు గుత్తిరకం వేరుసెనగకు 60 కి. గ్రా., తీగ వేరుసెనగకు 80 కి. గ్రా. ల విత్తనము సరిపోతుంది.

విత్తనముల ద్వారా వ్యాపించే తెగుళ్లను అరికట్టుటకు కెప్టాన్, అగ్రోసాన్ జి.ఎన్., సెరిసాన్ మందులతో విత్తనములను శుద్ధి చేసి వాడాలి.

వేరుసెనగ విత్తనములను వరుసలుగా

—కొరవ 10 వ పేజీలో

### వేరుశనగ— వేయవలసినఎరువులు

ఎకరాకు 12 క్వింటాళ్లు (షుమారు 3 పుట్లు) వేరుశనగపంట రావాలంటే ఏ ఏ ఎరువులు ఎంతెంత వాడాలి? అనే విషయమై 6 తేదీ రాత్రి ఆకాశవాణిలో ఆసక్తికరమైన గోష్ఠి ఒకటి జరిగింది. రైతుల అనుభవాలు రైతుల చేతనే చెప్పించడం జరిగింది. అందులో వెల్లడైన ముఖ్యాంశాలు—

★ దుక్కిలో జింక్ సల్ఫేట్ ఎకరాకు 15 కిలోలైనా వేసితీరాలి. అట్లనే కాల్షియం సల్ఫేట్ వేయుటంకూడా అవసరం.

★ దుక్కిలో 100 కిలోలు సూపర్ ఫాస్ఫేటు, 50 కిలోలు పొటాష్ వేయాలి. నత్రజని తక్కువైనాచాలు — ఎకరాలు 15 కిలోలు వేస్తే చాలు.

★ త్రవ్వి, నీళ్ళు పెట్టినప్పుడు అమ్మోనియం ఫాస్ఫేటు ఒక బస్తాకు తక్కువ కాకుండా వేయాలి.

★ తెగుళ్ళకు సంబంధించి—ఆకుమచ్చ తెగులు కాయ ఏర్పడే సమయంలో వస్తే తప్పక మందు చల్లాలి. వేరుశనగకు గమాక్సిన్ ఏ పరిస్థితుల్లోనూ పనికిరాదు. దానివల్ల చెడ్డ జరుగుతుంది.

ఎకరాకు 12 క్వింటాళ్ళు పండించే రైతుల అనుభవాలివి. వేరుశనగ రైతులు తప్పక పాటించతగినవి.

# పొట్ల 16ఎ రకం మేలైనది

పొట్లకాయ తీగజాతికి చెందిన కూరగాయ. దీనిని దక్షిణభారతదేశములోని అన్ని రాష్ట్రములలోనూ పండిస్తున్నారు. అయితే, ఉత్తరభారతదేశములోని కొన్ని రాష్ట్రములలో మాత్రమే దీనిని పండిస్తున్నారు. పొట్లకాయను పండించే వివిధ ప్రాంతములలో దీనిని చిచిండా, పడ్లకాయ, పొట్లకాయ, పడవలకాయ అనే పేర్లతో పిలుస్తారు.

పొట్లకాయలు పొడవుగా, సన్నముగా, వర్తులస్తంభాకారములో రెండువైపులా మొనతేలివుంటాయి. పొట్లకాయలు పొడవుగా (60 సెం. మీ. కు మించి), ఒక మోస్తరు పొడవుగా (45 నుండి 60 సెం. మీ.), పొట్టిగా (45 సెం. మీ కంటె తక్కువ) పెరుగుతాయి. వీటిపైన తెల్లని చారలుకాని, ఆకుపచ్చని చారలు కాని వుంటాయి. అనేకప్రాంతములలో స్థానిక పొట్లరకములనుండి కొన్ని మేలిరకములు ఎన్నికచేయబడ్డాయి. మద్రాస్ రాష్ట్రములోని కోయంబత్తూరులో కూరగాయల అభివృద్ధి పథకము క్రింద హెచ్-8, హెచ్-371 మరియు హెచ్-375 అనే మూడు పొట్లరకములు ఎన్నికచేయబడ్డాయి. మహారాష్ట్రలో 30-2-2 అనే మరియొక పొట్లరకముకూడా ఎన్నికచేయబడింది. ఈ సంస్థలోను, బెంగుళూరులోని భారతతోట పంటల పరిశోధనా సంస్థలోను మరికొన్ని పొట్లరకములనుకూడా ఎన్నికచేశారు. వీటిలో 16-ఎ పొట్లరకం ఎంతో మేలైనదని కనుగొనబడింది.

### వ్యవసాయ పద్ధతులు

దక్షిణభారతదేశములో పొట్లకాయలను ఏడాది పొడుగునా పండిస్తారు. అయితే, వేసవికాలములో ఇవి బాగాకాస్తాయి. పొట్ల విత్తనములను నాటుటకు ఒకమీటరు చుట్టుకొలత, ఒకమీటరులోతు, గోతికి గోతికి మధ్య 2 మీటర్ల దూరము వుండేట్లు గోతులను తయారుచేయాలి. బాగామక్కిన పశువుల పెంటను ఈ గోతులలో వేసి నేలపైపొరలోని మట్టితో బాగా కలియునట్లు చేసి, ఒకసారి నీరుపెట్టాలి. ఒక్కొక్క

**ఐ. సి. ఎ. ఆర్.**

గోతికి 3 లేక 4 విత్తనముల చొప్పున సుమారు ఒక అంగుళము లోతులో పాతిపెట్టాలి. విత్తనములు మొలకెత్తుటకు సుమారు 8 నుండి 10 రోజులు పట్టుతుంది. నేలలో నాటిన విత్తనములను ఎలుకలు పాడుచేసే అనేక ప్రాంతములలో పొట్ల మొక్కలను త్రవ్వి, ఇంకొకమడిలో నాటాలి. ఈ విధముగా మొక్కలను నాటేటప్పుడు వాటివేళ్ళకు ఏమాత్రమూ దెబ్బ తగలకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలి. వేసవికాలములో 5 రోజులకొకసారి, ఇతరకాలములలో వారమునకొకసారి పొట్ల పాదులకు నీరుపెట్టాలి. మొక్కలు తీగెలు

—కొరవ 10 వ పేజీలో

“తొలిపంట మీ ఇంటి తలుపుతట్టే వేళ”

కర్షకాళికి మా సంక్రాంతి శుభాకాంక్షలు

★★

కృష్ణ ఫెర్టిలైజర్స్

కోవూరు (నెల్లూరుజిల్లా)

★★

అన్నిరకాల ఎరువులు, తెగుళ్ళమందులు దొరకును.

ఫోన్ : ఆఫీసు- 81, ఇల్లు- 63

రైతుసోదరులకు సంక్రాంతి శుభాకాంక్షలు

# ఎసిసి పుష్కల్ ఫెర్టిలైజర్

(నూతన గ్రాన్యులేటెడ్ రసాయనిక ఎరువు)

# 18-18-9


వరి, సజ్జ, మిరప మరియు అన్ని పైర్లకు
కావలసిన మంచి ఎరువు

—పంపిణీదారులు—

1) యడ్లపల్లి గోవిందశెట్టి - నెల్లూరు.
2) నరేంద్ర ఫెర్టిలైజర్స్ - కావలి.
3) గోపాల్స్ ఆగ్రో సర్వీస్ సెంటర్ - కావలి.
4) పెండ్యాల సుబ్బారావు, నేరేళ్ళ జాలరావు అండ్ కంపెని - కావలి.
5) జె. సి. సుబ్బానాయుడు - కలిగిరి.




సంక్రాంతి మీకు సర్వశుభములు చేకూర్చుగాక!



# శ్రీ బృందావన్ హోటల్

హైదరాబాదు 500001

Grams : **BRINDAVAN**

PHONES : 44581 (5 Lines)
40176 (3 Lines)


Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore A. P.